# ప్రజాశక్తి

ఆదివారం 11 డిసెంబరు 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

## భవానీల దీక్ష విరమణకు పటిష్ట ఏర్పాట్లు

### కలెక్టర్ డిల్లీరావు ఆదేశం

**ప్రజాశక్తి - విజయవాడ :** భవానీలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా దీక్షా విరమణలను అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భవానీ దీక్షా విరమణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై శనివారం ఆయన దేవాదాయ, పోలీస్, నగరపాలక సంస్థ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈనెల 15 నుండి 19వ తేదీ వరకు భవానీలు రోజుకు సుమారు 50 వేల నుండి లక్షలోపు మంది దీక్షా విరమణ చేసి దుర్గమ్మను దర్శించుకుంటారన్నారు. ఈనెల16న శు క్రవారం, 18న ఆదివారం రోజుల్లో వీరి సంఖ్య లక్షకుపైగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని ఆదేశించారు. శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన తరహాలోనే ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది భవానీలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున పుణ్యస్నానాలు, గిరి ప్రదిక్షిణ, హోమ గుండం ఏర్పాట్లు, ఇరుముళ్ల విరమరణ, అమ్మవారి దర్శనం, ప్రసాదం సరఫరా, ఎర్ర బట్టలు వదిలే ప్రాంతాలలో ఏర్పాట్లను చేయాలన్నారు. వివిధ ప్రాంతాల్లో 8 అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. వాహనాల పార్కింగ్‌కు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న జలవనరుల శాఖ ఖాళీ స్థలాన్ని వినియోగించుకునేలా చూసుకోవాలన్నారు. దసరా ఉత్సవాల మాదిరిగానే వినాయకుని గుడి వద్ద నుండి ప్రారంభమైన క్యూలైన్‌లలోని భవానీలకు అమ్మవారి దర్శనం వరకు ఎటువంటి ఇబ్బందులు (మిగతా 6లో)

# వైద్య సేవల్లో గజిబిజి

- పిహెచ్‌సి వైద్యులతోనే సేవలు
- 104 వాహనం డాక్టర్ కొనసాగింపు ప్రశ్నార్థకం

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లో 104 సేవలను ప్రభుత్వం విస్తరించింది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పేరుతో ప్రజలకు చేరువయ్యేందుకు చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా మంచానికే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకు వైద్యులు వెళ్లి సేవలందించే ఏర్పాట్లు చేస్తోంది. పిహెచ్‌సి వైద్యులే ఉదయం ఒపి సేవలు, సాయంత్రం ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు అందిస్తుండటంతో ప్రస్తుతం పనిచేస్తున్న వెహికల్ డాక్టర్ల కొనసాగింపు ప్రశ్నార్థకంగా మారింది.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమల్లో భాగంగా కృష్ణాజిల్లాలోని 50 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) రెండో డాక్టర్‌ను నియమించారు. పిహెచ్‌సిల్లో మొత్తం 104 మంది వైద్యుల నియామకం జరిగింది. మొత్తం 357 హెల్త్ క్లినిక్‌లకు సంబంధించి మండలానికొకటి చొప్పున ఉన్న 104 వాహనాలను 25 ప్రాంతాలకు మ్యాపింగ్ చేశారు. 254 హెల్త్ క్లినిక్‌ల పరిధిలో నెలలో రెండుసార్లు, 103 హెల్త్ క్లినిక్‌ల పరిధిలో నెలలో ఒకరోజు చొప్పున 104 వాహనం వెళుతోంది. ఇద్దరు డాక్టర్లలో ఒక పిహెచ్‌సి డాక్టర్ 104 వాహనంలో సేవలు అందించడానికి వెళుతున్నారు. ఎవరైనా సెలవు పెట్టినా సేవలకు అంతరాయం కలగకుండా జిల్లాలో అదనంగా నలుగురు వైద్యులున్నారు. బిపి, షుగర్, హిమోగ్లోబిన్ తదితర 14 రకాల పరీక్షలను వాహనం వద్ద నిర్వహిస్తున్నారు. 387 మంది మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టులకుగాను 358 మందిని మాత్రమే నియమించారు. ఇంకా 29 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది.

**సాయంత్రం 4.30 గంటల వరకు**

ఈనెల 6వ తేదీ ఉదయం 9.20 గంటలకు పెడన మండలం చోడవరం గ్రామానికి 104 వాహనం చేరుకుంది. 64 మంది ఒపి రాయించుకున్నారు. రక్త పరీక్షలు, హిమోగ్లోబిన్, షుగర్, బిపి టెస్టులు చేశారు. ఇసిజి మిషన్ సైతం వెహికల్‌లో ఉంది. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒపి పేషెంట్లను వెహికల్ వెంట ఉన్న ఇద్దరు డాక్టర్లు పరీక్షించారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత వాహనం వద్దకు రాలేని ఇద్దరు పక్షవాతం పేషెంట్లను ఇళ్లవద్దకు వెళ్లి డాక్టర్ పరీక్షించారు. అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను పరీక్షించారు. పిప్పు పళ్లు, జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలున్నాయేమోనని పరిశీలించారు. రోగులకు ఇవ్వడానికి తమ వద్ద 67 రకాల మందులు సిద్ధంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు. 4.30 గంటలకు గ్రామం నుంచి వాహనం వెనుదిరిగింది. మంగళవారం జిల్లావ్యాప్తంగా 25 గ్రామాల్లో 1979 మందికి 104 వాహనం ద్వారా వైద్య సేవలందించారు. మంచానికే పరిమితమైన రోగుల వద్దకు వెళ్లి వైద్యులు పరిశీలించారు.

**ప్రశ్నార్థకంగా వెహికల్ డాక్టర్ కొనసాగింపు**

104 వాహన సేవల్లో భాగంగానే కొన్ని రోజుల క్రితం వరకు కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకున్న వెహికల్ డాక్టర్‌లే వైద్య సేవలందించారు. తాజాగా పిహెచ్‌సిల్లో నియమించిన ఇద్దరు వైద్యుల్లో ఒకరు వాహనంలో వైద్య సేవలందిస్తున్నారు. ఒక్కో వాహనంలో ఒక వెహికల్ డాక్టర్, మరో పిహెచ్‌సి డాక్టర్ ఇద్దరూ సేవలందిస్తున్నారు. ఈనేపథ్యంలో కాంట్రాక్టు గడువు ముగిసిన వెంటనే వాహన డాక్టర్ కొనసాగింపు ప్రశ్నార్థకం అవుతుందనే చర్చ జరుగుతోంది.

# వరి రైతు కంట కన్నీరు

- మాండూస్ ప్రభావంతో భారీ వర్షాలు
- నీట మునిగిన వరి పనలు
- రైతులకు భారీగా నష్టం

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

**గత మూడేళ్లుగా అధిక వర్షాలకు దిగుబడులు లేక నష్టపోయిన రైతులను ఈ ఏడాదీ మాండూస్ తుపాను నిండా ముంచింది. తుపాను ప్రభావానికి రెండు రోజులుగా చిరుజల్లుల పడతుండగా, శనివారం సాయంత్రం ఆరుగంటల తర్వాత నుండి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పొలాలన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. కోత కోసి పొలంపై ఉన్న వరి పనలు నీట మునిగాయి. తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన సాగు చేస్తే పెట్టుబడులు కూడా రాక అప్పులపాలవ్వాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు.**

ఘంటసాల, చల్లపల్లి, మొవ్వ, మోపిదేవి, అవనిగడ్డ, పామర్రు, పమిడిముక్కల, గూడూరు తదితర మండలాల్లోని పలు గ్రామాల్లో సాధారణ పద్ధతుల్లోనే అత్యధిక విస్తీర్ణంలో కోతలు కోశారు.

ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయిలో నూర్చిన వరి ధాన్యంపై పట్టాలు కప్పిన రైతులు

కూలీలతో కోతకోసిన పొలాల్లోని పనలు వారం రోజులు ఆరిన తర్వాత మాత్రమే పోగుచేసి కుప్పలు వేస్తారు. ఇలా పొలం మీద ఉన్న కృష్ణాజిల్లాలోని 40 వేల ఎకరాల్లోని పనలు భారీ వర్షాలకు నీట మునిగాయి. దీంతో వరి కంకులు మొలకలు రావడంతో పాటు నాణ్యత కూడా దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఇలా తడిచిన పన కట్టేత కట్టే సమయంలో గింజ రాలిపోయి దిగుబడులు సగానికి సగం తగ్గిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామంలోనే 700 ఎకరాలు కోత కోసి పనలపై ఉంది. ఈ వర్షానికి పనలన్నీ నీటమునిగాయి. కట్టేత పూర్తయిన పొలాల్లోనూ చుట్టూ నీరు చేరడంతో వేసిన కుప్పల్లో తేమ చేరి వేడి వచ్చి ధాన్యం రంగు మారుతుంది. మరో లక్ష ఎకరాలకుపైగా విస్తీర్ణంలో యంత్రాలతో నూర్చిన ధాన్యం రైతుల వద్ద నిల్వ ఉంది. ఆరబెట్టుకునే అవకాశం లేకపోవడంతో గుట్టలుగా పోసి ఉన్న ధాన్యం తేమ కారణంగా రంగు మారిపోతోంది.

**రైతులకు భారీ నష్టం**

ఎరువులు, యంత్రాల అద్దెలు, డీజిల్ ఖర్చులు పెరిగిపోవడంతో ఈ ఖరీఫ్ సీజన్లో వరిసాగుకు (మిగతా 6లో)



మరణించిన పైడయ్య కుటుంబానికి రూ.3.60 లక్షల చెక్కు అందజేస్తున్న సిహెచ్.బాబూరావు

# కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అండ

### మరణించిన పైడయ్య కుటుంబానికి రూ.3.60 లక్షల చెక్కు అందజేత
### సంక్షేమ నిధి నుండి ప్రభుత్వం ఆదుకోవాలని నేతల డిమాండ్

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరంలోని అల్లూరి సీతారామరాజు వంతెన సమీపంలో నిర్మాణ పని చేస్తున్న సందర్భంలో విద్యుత్ ఘాతానికి గురై సందిపల్లి పైడియ్య అనే కార్మికుడు మతి చెందాడు. అజిత్‌సింగ్‌నగర్‌లోని నందమూరి నగర్ ప్రాంతంలో జరిగిన మరో ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికురాలు రాధా పైఅంతస్తు నుండి పడి తీవ్ర గాయాలతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. విజయ దుర్గానగర్ మధ్యకట్టలో నిర్మాణ పనిచేస్తున్న వెంకటరమణ అనే కార్మికుడు విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే (మిగతా 6లో)

## సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మైలవరం

ఈ నెల 15,16 తేదీలలో విజయవాడలో జరిగే సిఐటియు 11వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సి.హెచ్ సుధాకర్ పిలుపునిచ్చారు. జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం స్థానిక గాంధీ గ్రంథాలయంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలను, ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో కార్మికులు ఇబ్బందులకు గురగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు చెన్నారావు, పి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న సుధాకర్ తదితరులు

## 'మహిళలపై వివక్ష, నిషేధం'పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక ఎల్‌బిఆర్‌సిఇలో మహిళలపై వివక్ష, నివారణ, నిషేధం అనే అంశంపై మహిళలకు, విద్యార్థినీలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మైలవరం ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ గిరిజ మాట్లాడుతూ మహిళలపై పనిచేసే ప్రదేశాలలో హింసకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. సాంఘీక ప్రసార మాధ్యమాల వినియోగం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి ఆర్ సి ఇ కళాశాల ప్రిన్సిపాల్ కె అప్పారావు, డా॥పి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి శనివారం ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన కురుగుంట్ల బ్రహ్మానందరెడ్డి, నిర్మలలు రూ.10116లు, చిల్లకల్లు వాస్తవ్యులు రావూరి అజయ్, మేఘన లు రూ.10116లు, కేతనకొండ కాచవరం వాస్తవ్యులు కీర్తిశేషులు బోడెపూడి, సీతమ్మ జ్ఞాపకార్థం వెంకటేశ్వరరావు రూ.10116లు విరాళంగా అందజేశారు. దాతలకు శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేషవస్త్రములు అందించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పసుపులేటి రాధాసుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ సహాయకమిషనర్, కార్య నిర్వహణాధికారి డి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-తిరువూరు : స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ పాల్ ఇమ్మానియేల్ పాల్గొని ప్రత్యేక సందేశా న్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో, వి.ఎం బంజర్ సిఐ హనుక్, కళాశాల యాజ మాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కొత్తపేట శ్రీ సత్యభామ రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం అభివృద్ధి పనులు వాస్తు ప్రకారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి సతీష్ శుక్రవారం ఆలయ ప్రాంగణంలో పునర్నిర్మాణంకు సంబంధించిన గుర్తులు పెట్టారు. దేవాలయ వాస్తు శాస్త్రం ప్రకారం ఎక్కడ ఎలాంటి నిర్మాణం చేపట్టాలో స్కెచ్ గీయడం జరిగింది. ఆ మేరకు ఆయన నిర్మాణానికి సంబంధించి గుర్తులు పెట్టారని ఆలయం పాలకవర్గ అధ్యక్షులు వంజరపు సూర్యారావు తెలిపారు. ఆలయానికి ఉత్తర ద్వారం ఉండాలని ఆలయ నిర్మాణంలో పాలకవర్గ సభ్యులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో, దేవాదాయ శాఖ స్థపతి వచ్చి ఆలయ ప్రాంగణంలో పునర్నిర్మాణం సంబంధించిన గుర్తులు పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరువూరు

తిరువూరు బైపాస్ రోడ్డు గ్యాస్ కంపెనీ వద్ద జాతీయ రహదారిపై ట్రాక్టర్ ఢీ కొట్టడంతో యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మహిళకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆంజనే యపురం గ్రామానికి చెందిన ఈలప్రోలు రమేష్ (35) మహిళతో కలిసి ము త్తగూడెం వైపు నుండి శనివారం ఉదయం బైక్ పై వస్తుండగా గ్యాస్ కంపెనీ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈప్రమాదంలో తలకు బలమైన గాయమవ్వటంతో రమేష్ సంఘటనా స్థలంలోవద్దే మృతిచెందగా మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం విజయ వాడ తరలించారు. మతదేహాన్ని పో స్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తర లించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పద్మారావు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల సమీపంలో.బైపాస్ రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో నందిగామ మండలం అడవి రావులపాడు గ్రామానికి చెందిన వెల్పుల నాగార్జున (24) అనే వ్యక్తి మృతి చెందాడు. విజయవాడలో పని ముగించుకుని తిరుగు ప్రయాణమైన క్రమంలో చెవిటికల్లు బైపాస్ ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం నాగార్జున ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఘటనలో నాగార్జున తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ శవగారానికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం అన్వేషిస్తున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## కలకలం రేపుతున్న ద్విచక్ర వాహనం

ప్రజాశక్తి -నందిగామ

నందిగామ రైతుపేట వెంకటేశ్వరరావు ఫంక్షన్ హాల్ పక్కన ఐదు రోజులుగా యాక్టివా వాహనం గత 5 రోజుల నుండి పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనం కలకలం రేపుతోంది. నెంబర్ ప్లేట్ లేకుండా తెలంగాణ రిజిస్ట్రేషన్‌తో ఉండటంతో ఆ ప్రాంత వాసుల దృష్టి అంతా ఆ బైక్ పైనే ఉంది.దొంగిలించి ఇక్కడ పార్క్ చేసి వెళ్ళారా? లేదా ఎవరైనా మరిచిపోయి వెళ్లారా అనే అనుమానం కలుగుతుంది.అసలు ఈ బైక్ ఎవరిది ఇక్కడికి ఎలా వచ్చింది పోలీసులే విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నందిగామ రైతుపేట సెంటర్లో పార్కింగ్ చేసిన వాహనం

## జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో మౌలిక వసతులైన మంచినీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, కష్టారెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి చాలా కాలం అయిందనీ కనుక అధికారులు, ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రెడ్డిగూడెం గ్రామ ప్రజలకు ఊరికి సుమారు మూడు - నాలుగు కిలోమీటర్ల దూరంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన ప్రభుత్వం అక్కడ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని విష్ణుప్రియ నగర్‌లో కోటి 25 లక్షల రూపాయలతో నిర్మించబోయే ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ (వాటర్ ట్యాంక్) నిర్మాణ పనులకు శనివారం శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ స్థానిక పద్మావతి నగర్ నందు ఉన్న హెడ్ వాటర్ వర్క్స్ నుండి శుద్ధి చేసిన కష్ణా జలాలను నూతనంగా విష్ణు ప్రియ నగర్‌లో నిర్మించబోతున్న వాటర్ ట్యాంకుకు నీరును పంపించి, ఇక్కడి నుంచి విష్ణుప్రియ నగర్, శాంతినగర్, పుట్ట బజార్ స్థానికులకు కష్ణాజలాలను అందిస్తామన్నారు. అదేవిధంగా పట్టణంలోని ధనం బోర్డు, చెరువు బజారు, గురుకుల పాఠశాల ఇలా పలుచోట్ల సర్వీస్ రిజర్వాయర్లు (వాటర్ ట్యాంకులు) ఏర్పాటు చేస్తామన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరతగతిన వాటర్ ట్యాంకు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, స్థానిక కౌన్సిలర్ గింజుపల్లి వెంకటరామయ్య, పట్టణ కౌన్సిలర్లు కోలగని రాము, పందుల రోశయ్య, తన్నీరు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను

## 21 కల్లా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కంచికచర్ల

జగనన్న కాలనీల్లో నిర్మాణం చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలు ఈ నెల 21 నాటికి పూర్తి చేయాలని యంపీడీఓ కె బాల శంకరరావు సూచించారు. హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గొట్టుముక్కలలో జగనన్న కాలనీల్లో లే అవుట్ పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంపీడీఓ మాట్లాడారు. ఈ నెల 21 రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో సామూహిక గృహ ప్రవేశాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఆకుల నరసింహారావు, ఏపియం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులు కాపాడుకుందాం : కోయ సుధ

నందిగామలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మైలవరం

మానవుని మనుగడకు మానవ హక్కులను కాపాడుకుందామని ఆంధ్రప్రదేశ్ ఉమెన్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు కోయ సుధ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్టర్స్ కౌన్సిల్ జాతీయ కమిటీ ఆదేశానుసారం శనివారం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1949, డిశంబర్ 10న విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసిందన్నారు. 1993లో మానవ హక్కుల పరిరక్షణ కోసం భారత ప్రభుత్వం చట్టం తీసుకు వచ్చిందన్నారు. ఈ కమిషన్ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ఫిర్యాదు మేరకు విచారణచేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ద్రోణవల్లి విజయ లక్ష్మి, వెల్ఫేర్ సెక్రటరీలు కాసుల నాగమణి, ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు ఎ.అనిత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నందిగామ నెహ్రూ నగర్ బి.సి గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సభాధ్యక్షులు గా కృష్ణా జిల్లా ఛైర్మన్ శ్రీమతి సరికొండ వాణి వ్యవహరించారు. అనంతరం సభ్యులు రహీం తుల్లా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మానవ హక్కులు అంటే ఏమిటి వాటిని మనం ఎలా ఉపయోగించుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 200 మంది విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం వెస్ట్ జోన్ ఛైర్మన్ ఉలవలపూడి నరేంద్ర, యూత్ ఛైర్మన్ వినుకొల్లు నవీన్ బాబు, నందిగామ నియోజకవర్గ ఛైర్మన్ తొర్లికొండ సీతారామయ్య, జిల్లా ఛైర్మన్ మహమ్మద్ ఖాసిం , మహిళా అధ్యక్షురాలు డాక్టర్ వై అంజని తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో పలు సమస్యలను ప్రస్తావించా : ఎంపి బాలశౌరి

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

లోక్ సభ శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై తాను ప్రస్తావించానని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఇటింటికి కుళాయి పథకంపై కేంద్ర జలవనరులశాఖ సహాయమంత్రి ప్రహ్లాద్ పటేల్ సింగ్‌ను కోరగా వివరణ ఇచ్చారని తెలిపారు. ఇప్పటివరకు భారతదేశ గ్రామీణ ప్రాంతాలలో 62 శాతం ఇళ్ళకు మంచినీటి సౌకర్యం ఉండగా 38 శాతం లేకపోవడంపై వివరాలు కోరామని ఒక ప్రకటనలో వెల్లడించారు. నూటికి నూరు శాతం మంచి నీటి కనెక్షన్ వసతి, నీటిలో పి హెచ్ విలువలు, అంగన్వాడీ సెంటర్లకు, స్కూళ్ళకు అందించే నీటిలో క్లోరిన్ శాతం గూర్చి తెలుపాలని కోరామన్నారు. సమాధానంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి కుటుంబానికి అవసరమైన నీటిని(కనీసం 55 ఎల్పిసిడి)సరఫరా చేస్తున్నారనీ, భవిష్యత్తులో నిరాటంకంగా సరఫరా చేయడం కోసం చర్యలు తీసుకుంటామని లిఖిత పూర్వకంగా తెలిపారన్నారు. ప్రభుత్వ సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ 95.69 లక్షల గహాలలో 63.65 గహాలకు (66.52 శాతం) గహాలకు మంచినీటి సౌకర్యం కలిపించడం జరిగిందని మంత్రి చెప్పారని అన్నారు. 2021-22 సంవత్సరంలో చేసిన అసెస్మెంట్ ఎక్సర్ సైజులో 95 శాతంపైగా గహాలకు అందించే మంచినీరు అవసరమైన మేరకు పిహెచ్ విలువలు కలిగి ఉన్నాయని, అలాగే 87 శాతం కంటే ఎక్కువగా అన్ని అంగన్వాడీ సెంటర్లు, స్కూళ్ళలో క్లోరిన్ శాతం విలువలు నివేదికలు ప్రకారం సక్రమంగానే ఉన్నాయని చెప్పారని ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి ముందు వెళుతున్న ఆటోను, సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు గాల్లో పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న యువతి మృతి చెందగా, ఆటో డ్రయివర్, సైకిలిస్టులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఉయ్యూరు మండలం ఆకునూరు వద్ద శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఉయ్యూరు రూరల్ పోలీసులు కథనం ఇలా ఉంది. ముగ్గురు యువకులు, ఇద్దరు యువతులు విజయవాడ నుంచి మచిలీపట్నంకు కారులో బయలుదేరారు. ఆకునూరు ఫ్లైవోవర్ సమీపాన కారు అదుపుతప్పింది. ముందు వెళుతున్న ఆటోను, సైకిల్పై వెళుతున్న వ్యక్తిని ఢీకొని కారు ఫల్టీలు కొట్టింది. ఈఘటనలో కారులో ఉన్న షాల్వి(18) తీవ్రగాయాలయ్యాయి. ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మరణించింది. ఆటో నడుపుతున్న చలివేంద్రపాలెంకు చెందిన సాంబయ్య, సైకిల్పై ఉయ్యూరు వైపు వస్తున్న గొడవర్రుకు చెందిన నాగరాజు గాయపడగా విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కారు అతివేగం వల్ల ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. .

## నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

**ఉయ్యూరు:** పెదఓగిరాలలో శనివారం పేకాటాడుతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారివద్దనుంచి రూ.38,500 నగదు స్వాధీన పరుచుకున్నారు. ఉయ్యూరు పట్టణ పరిధిలో పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 1800 నగదు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఇన్చార్జ్ ఎస్సై ఎన్. వీ రప్రసాద్ వివరాలను తెలిపారు.

## జడ్‌పిటిసి ఇంట్లో చోరీ

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్**

బాపులపాడు మండలంలోని హనుమాన్‌జంక్షన్‌లోని కెఎస్ టాకీస్ రోడ్డు సీతామహాలక్ష్మి నరసింహం ఆసుపత్రి వెనుక అద్దెకు ఉంటున్న జెడ్పీటీసీ ఇంట్లో శనివారం చోరీ జరిగింది. ఆమె కుటుంబ సమేతంగా స్వగ్రామమైన శోభనాద్రిపురం వెళ్లిన సమయంలో ఇంట్లో లేరని గమనించిన దుండగులు తలుపులు తాళాలు పగులగొట్టిచోరీకి పాల్పడ్డారు. నాలుగు కాసుల బంగారం, రూ.45 వేలు నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

దుస్తులతో విద్యార్థినులు

## విద్యార్థినులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

స్థానిక జగన్నాథపురంలో ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమానికి 60 మంది కాలేజీ విద్యార్థినిలకు శనివారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్ఎస్ఎస్ విడి హనుమంతరావు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.30 వేలు విలువ చేసే యూనిఫారం దుస్తులు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. విశ్రాంత విఆర్ఓ సాయిబాబు 60వ పుట్టిన రోజున లేడీ యాంప్తుల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలకు ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమం చేయటం ఆదర్శప్రాయమన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత విఆర్ఓ లంకెశెట్టి సాయిబాబు మాట్లాడుతూ పిల్లలకు సహాయం చేసే కార్యక్రమంలో భాగస్వామి కావటం తనకు ఎంతో సంతప్తికరంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి బేబీ కుమారి, మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, లంకిశెట్టి హరిబాబు, లంకిశెట్టి నీరజ, పద్మావతి అధ్యాపకులు నాగరాజు మాస్టర్, మున్నవర్, మేకల వాసుదేవ నారాయణ, తాడేపల్లి రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీచేస్తున్న నిర్వాహకులు

## ‘నిరంతరం సామాజిక సేవలు’

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు**

వెనిగండ్ల చారిటీస్ సేవలు నిరంతరం కొనసాగుతాయని సంస్థ ప్రతినిధులు దేవరపల్లి వినయ్ ప్రకాష్, జి.వి నరసింహారావులు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలో రెండోరోజు ఐదు గ్రామాల్లోని 12 చర్చిలలో సుమారు 992 మందికి దుస్తులు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రిస్మస్ రోజున నూతన వస్త్రాలు ధరించి సంతోషంగా పండగ చేసుకోవాలన్నది వెనిగండ్ల రాము, సుకద ఆకాంక్షగా వివరించారు. వెనిగండ్ల రాము సేవా కార్యక్రమాల్లో కొత్త కాదని గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన పలువురు విద్యార్థులను ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రోత్సహించారని వెల్లడించారు. చదువుకొని ఖాళీగా ఉన్న అనేక మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని వారు వివరించారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే దానికి గుడివాడ పరిసర ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రానున్న రోజుల్లో సామాన్యులు తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా మరిన్ని కార్యక్రమాలు వెనిగళ్ళ ఫౌండేషన్ చేపడుతుందని వివరించారు.

## కొడాలి నాని వ్యాఖ్యలు అహంకారపూరితం : రావి

**ప్రజాశక్తి-గుడివాడ**

తమ పార్టీ నేతలపై స్థానిక శాసనసభ్యులు కొడాలి నాని చేస్తున్న వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు విమర్శించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ టిడిపి బిసిల కోసం ఆదరణ పథకం ద్వారా చేతి పనులు చేసుకునేవారికి ఇచ్చిన పనిముట్లు నాశిరకమైనవని చెప్పటం సరికాదన్నారు. బిసిలను కించపరుస్తూ మాట్లాడిన కొడాలి నాని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గోవాడ శివ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పొలగాని కృష్ణయ్య, యాదవ సాధికార సమితి కష్ణాజిల్లా అధ్యక్షుడు నెరుసు కాశీ, నాయకులు శొంఠి రామకష్ణ, అంగడాల శ్రీను, బెల్లంకొండ ఏడుకొండలు, రామదేని వేణుబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, బూరాడ మధు, శొంఠి శ్రీను, శొంఠి నాగేశ్వరరావు, కోడూరు ప్రభు ,వసంతవాడ దుర్గారావు, దేవాడి నాగేశ్వరరావు, కార్యదర్శి కుందేటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు

## ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

ఐక్యతతోనే బ్రాహ్మణులభివృద్ధి సాధ్యమని మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది జె.మల్లికార్జున ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక మహతి లలిత కళావేదిక ఆడిటోరియంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు అందరూ ఐక్యతతో ఉంటూ హక్కులు సాధించుకోవాలన్నారు. బ్రాహ్మణులు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుంటూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం కషి చేయాలని తెలిపారు. బ్రాహ్మణ యువత బ్రాహ్మణులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడే విధంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, వింజమూరి శివరాం, వేమూరి రామకష్ణారావు, జమ్మలమడక సేతురామయ్య, పివి ఫణి కుమార్, సిహెచ్.వి ఫణి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునప్రసాద్

## కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి : ఎంపిపి

**ప్రజాశక్తి-నందిగామ**

ఉచిత కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి దొరుకుతుందని నందిగామ మండల పరిషత్ అధ్యక్షురాలు అరిగెల సుందరమ్మ, జెడ్పీటీసీ గాదెల బాబు పేర్కొన్నారు. నందిగామ మండలం మునగచర్ల గ్రామంలోని పిఎస్‌సి బోస్ మెమోరియల్ ట్రస్ట్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని నందిగామ ఎంపీపీ అరిగెల.సుందరమ్మ, నందిగామ మండలం జడ్పీటీసీ సభ్యులు, గాదెల వెంకటేశ్వర రావు (బాబు) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎం ప్రసాద్ .బెల్లంకొండ , హెచ్ఆర్ షేక్.సల్మా , మేనేజర్ షేక్.సుభాని , ట్రస్ట్ స్టాఫ్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## దుల్హన్ పథకాన్ని కొనసాగించాలి

**ప్రజాశక్తి-నందిగామ**

ఎలాంటి నిబంధనలు లేకుండా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధంగా ముస్లిం కుటుంబాలకు దుల్హన్ పథకాన్ని అమలు చేసి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని అందించాలని విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీముల్లా రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరిముల్లా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ కరిముల్లా ,సీనియర్ నాయకులు షేక్ గౌస్, సయ్యద్ ఇబ్రహీం, షేక్ అన్సారి, షేక్ షఫీ అహ్మద్, నాగుల్ మీరా , ఉస్మాను పాపోలు రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కరీముల్లా

## నేడు ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి - పెనమలూరు**

పెదపులిపాకలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు రావి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముసునూరు శ్రీధర్ ఇంటి ఆవరణలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. టాప్ స్టార్, మాక్సివిషన్ కంటిహాస్పిటల్, సురేష్ దంత వైద్యశాలకు చెందిన వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు రావి సురేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# యువత ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి రావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నందిగామ

నిరుద్యోగ యువత, విద్యార్థులు ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి రావాలని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పేర్కొన్నారు. శనివారం నందిగామలో వైఎస్ఆర్ కాంగ్రెస్ చేపట్టిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ సెంటర్ ను ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నందిగామ లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా కోచింగ్ సెంటర్ పెట్టడం అభినందనీయమని తెలిపారు. ఉద్యోగ సాధించాలనే పట్టుదల -కృషి తో చదివి విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి కోచింగ్ భారం కాకూడదని ఎమ్మెల్యే- ఎమ్మెల్సీలైన మొండితోక బ్రదర్స్ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విజయవాడ సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా మాట్లాడుతూ యువత ఫోన్లు ,టీవీలు,

కోచింగ్ సెంటర్ ప్రారంభిస్తున్న సిపి, పక్కన కలెక్టర్

మెటీరియల్ అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

సినిమాలు, షికారులపై దృష్టి సారించకుండా , ఉద్యోగ సాధించి, జీవితంలో ఉన్నత స్థాయికి రావాలి అనే ఆలోచనతో పట్టుదలతో చదవాలని కోరారు. నందిగామ నియోజకవర్గ నిరుద్యోగ యువత, విద్యార్థులు ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి రావాలనే ఆలోచన తోనే ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయటం జరిగిందని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. కోచింగ్ కు అవసరమైన బుక్స్ అండ్ మెటీరియల్ , 70 రోజుల పాటు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. దాదాపు 400 మంది విద్యార్థులు తొలిరోజు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేతలు కెవిఆర్ రాయప్ప, చైతన్య రమేష్- కార్తీక్, తేజ డివిఆర్ ఆళ్ళ రాంబాబు, జీడి ఎంఎం ప్రసాద్ , కాకతీయ రవీంద్ర , ఆర్టిక రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత : ఎంఎల్ఎ మొండితోక

ప్రజాశక్తి-కంచికచర్ల : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో నిధుల కేటాయిస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండల పరిషత్ నిధులు 60 లక్షల రూపాయల వ్యయం తో స్థానిక వసంత కాలని, హనుమాన్ పేట, ఇందిరాకాలని, అరుంధతి కాలనీ, గోకరాజుపల్లి కాలనీల్లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వసంత కాలనీలో నెలకొన్న సమస్యలను పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. స్థానిక సంస్థల నిధులతో, ప్రభుత్వం నిధులు జోడించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, వైస్ ఎంపిపి బండి మల్లికార్జున్ రావు, యంపిటిసి వేమా రోజా రమణి తదితరులు పాల్గొన్నారు

## మొబైల్ క్యాంటీన్ ద్వారా అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్

టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా నేతృత్వంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ శనివారం 48వ డివిజన్ ఆంజనేయ వాగు సెంటర్ వద్ద నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగుల్ మీరాతో పాటుగా తెలుగుదేశం యువ నాయకులు కాంట్రేగుల రవీంద్ర, 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పిళ్ళా అచ్యుతరావు, నాగోతి రామారావు, బంక నాగమణి, ఆదిత్య కిరణ్, ఈది పార్వతి, బూదాల నంద కుమారి, బెవర జోగేశ్వరరావు, వరికుప్పల నాగేశ్వరరావు, మలవతి వాసు, సూరిబాబు, పిల్లా సాయి, కోళ్ల వాసు, పిళ్లా వెంకన్న, రాయన రాజా, రామారావు, శంకర్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బ్రిటన్ డిప్యూటీ హైకమిషనర్ రాక

● కంచికచర్లలో ఆర్‌బికె, నందిగామలో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల

ఈ నెల 11 న ఆదివారం బ్రిటన్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ వినతి ఓవెన్ కంచికచర్ల, నందిగామలో పర్యటించనున్నట్లు వ్యవసాయ శాఖ నందిగామ ఏడీఏ ధర్మపురి రమణ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు కంచికచర్ల లోని ఆర్ బి కె కేంద్రాన్ని, అనంతరం నందిగామ లో వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వినూత్న రీతిలో జరుగుతున్న వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రంలో పర్యటించనున్నారని తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా చదివితే మెడిసిన్లో సీటు సాధ్యమే

– ఆయుష్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పెండ్యాల సుమన్

– ఘనంగా శ్రీ భవిష్య కళాశాల ఫేర్వేల్ డే వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : పట్టుదల, ఆత్మవిశ్వాసంతో పాటు ప్రణాళికా బద్ధంగా చదివితే మెడిసిన్లో సీటు సులభంగా సాధించవచ్చని ఆయుష్ హాస్పటల్ ఆర్థోపెడిక్ సర్జన్, నీ రీప్లేస్‌మెంట్ వైద్యులు డాక్టర్ పెండ్యాల సుమన్ అన్నారు. శ్రీ భవిష్య జూనియర్ కళాశాల ఫేర్‌వెల్‌డే వేడుకలు శనివారం సాయంత్రం నగరంలోని సెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో జరిగాయి. ఈవేడుకల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకుముందు వేడుకలను ప్రారంభించి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెండ్యాల సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంపొందించుకుని ఆల్‌రౌండర్లుగా ఎదగాలని అన్నారు. చాలా మంది మెడిసిన్లో సీటు సాధించాలంటే కష్టం అనుకుంటారని అది చాలా తప్పు అని, ప్రతి రోజూ ఏరోజు పాఠం ఆరోజు చదువుతూ కష్టపడటంతో పాటు, సాధించాలనే ఆత్మవిశ్వాసం ఉంటే ఖచ్చితంగా సీటు సాధించగలని తెలిపారు. శ్రీ భవిష్య విద్యా సంస్థల ప్రతి ఏటా మెడిసిన్‌తో పాటు ఇంజనీరింగ్‌లో కూడా మంచి ఫలితాలను సాధిస్తుందని, భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈసందర్భంగా మెరిట్ విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈకార్య క్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎం.నాగేశ్వరరావు, కిషోర్‌బాబు, జి.వెంకట రావు, జి.రాజేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు (ఎంఎస్ఆర్), పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు సంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలతో సినీ పాటలతో అలరించారు.

## చదువుతోపాటు క్రీడలు అవసరం

● ఘనంగా సిద్ధార్థ స్కూల్ క్రీడా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణించిన వారికి మంచి అవకాశాలు ఉన్నాయని సిద్ధార్థ అకాడమి అధ్యక్షులు డాక్టర్ సి.నాగేశ్వరరావు అన్నారు. మొగల్‌రాజపురంలోని వీరమాచనేని పెద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ 40వ క్రీడాదినోత్సవ వేడుకలు శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.నాగేశ్వ రరావు పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఆటలు ఆడాలన్నారు. ఆటలు ఆడటం ద్వారా విద్యార్థులకు మంచి క్రమ శిక్షణతో పాటు చక్కటి ఆరోగ్యం కూడా లభిస్తుం దన్నారు. సిద్ధార్థ విద్యా సంస్థలు విద్యతో పాటు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న సిద్ధార్థ అకాడమి కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు

మాట్లాడుతూ క్రీడలు విద్యార్థి యొక్క వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, చదరంగం ఆటలను నిర్వహించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య, వైస్ ప్రిన్సిపాల్ రోజ్‌మేరి పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవిత బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి

ప్రతివ్యక్తికి జీవిత బీమా అవసరమని స్థానిక శాసన సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని మంగొల్లు సొసైటీలో రుణం తీసుకొని చనిపోయిన దేచుపాలెంకు చెందిన రైతుకి జీవిత బీమా ద్వారా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి రైతుకి, కౌలు రైతుకి జీవిత బీమా అవసరమని అన్నారు. జీవిత భీమ ఉండటం వలన ఆకుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మంగొల్లు సొసైటీ అధ్యక్షులు సామినేని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుండె సమస్యలకు టావి ద్వారా చికిత్స

● కార్డియాక్ సొసైటీలో డాక్టర్ పోతినేని రమేష్‌బాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : గుండె సంబంధ సమస్యలకు అయోటిక్ వాల్వ్ క్యాల్షియం ద్వారా ఆపరేషన్ లేదా టావి చికిత్స ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అన్నారు. చెన్నయ్‌లో జరుగుతున్న కార్డియాక్ సొసైటీ ఆఫ్ ఇండియా 74వ వార్షిక సమావేశంలో రమేష్ హాస్పటల్స్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు పాల్గొని ప్రసంగించారు. అయోటిక్ వాల్వ్‌లో పేరుకునే క్యాల్షియం గురించి దేశ వ్యాప్తంగా హాజరైన కార్డియాలజిస్టులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత దశాబ్దకాలంగా కరొనరీ రక్త నాళాల క్యాల్షియంను బట్టి గుండెపోటు ప్రమాదాన్ని 15 సంవత్సరాల ముందే అంచనా వేయవచ్చని శాస్త్రీయ సమాచారం ఉందన్నారు. ఇపుడు కొత్తగా అయోటిక్ వాల్వ్ వ్యాధి తీవ్రతను బట్టి చికిత్సా విధానాన్ని నిర్ధేశించడానికి అయోటిక్ క్యాల్షియం స్కోను ప్రామాణికంగా తీసుకుంటు న్నారని తెలిపారు. గుండెలో అతి ముఖ్యమైనటువంటి అయోటిక్ వాల్వ్ వయసుపైబడే కొద్దీ దళసరి కావడం, కొంతమందిలో మూసుకుపోయి హార్ట్ ఫెయిల్యూర్, ఆకస్మిక మరణాలకు దారి తీయవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు కలర్ డాప్లర్ స్కానింగ్ విధానం ద్వారా వ్యాధి నిర్ధారణ చేసేవారన్నారు. ఈవిధానంలో 30 శాతం మందిలో పొరపాటు దొర్లవచ్చని దీని వల్ల వ్యాధి తీవ్రత నిర్ధారణలోనూ, చికిత్సా విధానాన్ని సూచించడం కష్టతరం అవుతుం దన్నారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా వచ్చిన ఆధునిక శాస్త్రీయ సమాచారం ప్రకారం అయోటిక్ క్యాల్షియం స్కోరు

విధానం ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణకు తోడ్పడుతుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా తమ హాస్పటల్ నందు అయోటిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ , ట్రాన్స్ క్యాతటర్ అయోటిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ( టావి ) సమాచారాన్ని పవర్ పాయింట్ ద్వారా చూపించారు.

# జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నాశనం : కొల్లు

వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్**

తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పే జగన్మోహన్‌రెడ్డి పాలనలో పండించిన పంటను అమ్ముకోవడానికి రైతు పది మంది దగ్గరికి పరిగెత్తాల్సిన పరిస్థితిని కల్పించారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. టిడిపి ఆధ్వర్యంలో 'రాష్ట్రంలో రైతులకు ఇదేం కర్మ' కార్యక్రమాన్ని మచిలీపట్నం మండలం సీతానగరంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కొల్లు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పండించిన కొల్లు మాట్లాడుతూ పంట కోత కొయ్యడానికి సచివాలయాలు, ఆర్ బి కేలు , వ్యవసాయ అధికారులు చుట్టూ రైతులు ప్రదక్షణలు చేయాల్సి వస్తోందన్నారు. 75 కిలోల ధాన్యం బస్తాకి 4 కేజీలు తరుగు పేరుతో కోత కోసి రైతులను ప్రభుత్వం నిలువునా ముంచుతోందన్నారు. రాష్ట్రం మొత్తంగా రైతన్నలు ఇంతలా ఇబ్బందులు పడుతుంటే ఈ ముఖ్య మంత్రికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. సాక్షాత్తు వైసిపి ఎమ్మెల్యే అనిల్ ధాన్యం త్వరగా తీసుకోకపోతే పాయ వస్తుందని చెప్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. . డబ్బుల కోసం కూడా ఆలోచించకుండా ముందు ధాన్యం వెళ్ళాలి అని రైతుల ఆలోచిస్తుంటే చిత్తశుద్ధి లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు తలారి సోమశేఖర్, రాంబాబు,నాగరాజు రైతులు, పాల్గొన్నారు. **పెడన :** మండల పరిధిలోని ఉరివి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి నిర్వహించింది. నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్ తో పాటు పార్టీ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. టిడిపి గ్రామ నాయకులు గంధం గోపాలకష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి అర్జ వెంకట నగేష్, టిడిపి మండల అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్, పార్లమెంటు కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామమూర్తి, కోంకేపూడి మాజీ ఎంపీటీసీ పోలగాని రాంబాబు టిడిపి చెన్నూరు గ్రామ అధ్యక్షుడు చెన్ను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ముద్రించినకరపత్రాలను పంపిణీచేస్తున్న కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

## లీజుకు ఆర్‌టిసి స్థలాలు

### జిల్లా ప్రజా రవాణా అధికారి నాగేశ్వరరావు

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

ఏపిఎస్ఆర్టీసీ ఆదాయం పెంపులో భాగంగా వివిధ బస్సుస్టేషన్లలో గల ఖాళీ స్థలాలను 15 సంవత్సరాల పాటు లీజుకు ప్రతిపాదనలు చేసిందని జిల్లా ప్రజా రవాణా అధికారి జి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులకు అనుకూలంగా ఖాళీస్థలంలో అనుమతింపబడిన వ్యాపారాన్ని నిరాటంకంగా 15 సంవత్సరాల పాటు నిర్వహించుకోవచ్చునని పేర్కొన్నారు. జిల్లాలోని అవనిగడ్డ డిపో పరిధిలో చల్లపల్లి బస్టాండ్ ప్రాంగణంలో 3 ఖాళీ స్థలాలు అనువైనవిగా గుర్తించామని తెలిపారు. ఇందులో సూపర్ మార్కెట్లు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్ నిర్వహించటానికి అనువైనవిగా ఉన్నాయని వివరించారు. పూర్తి వివరాలను వెబ్ సైట్ www.apsrtc.ap.gov.in పొందుపర్చామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ టెండర్ షెడ్యూల్ డౌన్లోడుకు చివరి తేదీగా నిర్ణయించామని తెలిపారు. టెండర్లను ఈడి జోన్–2 విజయవాడ కార్యాలయంలో ఈనెల 21లోగా దాఖలు చేయాలని కోరారు. ఆసక్తి గల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు చల్లపల్లి బస్టాండ్‌లో గల స్థలాల కోసం ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకోసం చరవాణి : 7382893920, 7981370909లో సంప్రదించాలని కోరారు.

నిరసనలో పాల్గొన్న నాయకులు

## జై భీమ్ భారత్ పార్టీ నిరసన

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయడం లేదనీ, అది కల్పించిన హక్కులను వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాలరాస్తున్నందుకు నిరసనగా జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. శనివారం ఉత్తరాంధ్ర పులికేక పేరుతో జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ నిర్వహించ తలపెట్టిన డాక్టర్ సుధాకర్ స్మారక సభను జరగనివ్వకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సీతయ్యలంక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. హైకోర్టు సభ పెట్టుకునేందుకు పర్మిషన్ ఇచ్చినప్పటికీ పోలీసులు సభను అడ్డుకున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో వాక్ సభా స్వాతంత్రాలను అడ్డుకోవడం ద్వారా ఈ రాష్ట్రంలో రాజ్యాంగం అమలు జరగటం లేదనేది తేటతెల్లమైందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంగా ఉన్నప్పుడు నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసేందుకు అప్పటి ప్రభుత్వం ఎలాంటి ఆటంకాలు కల్పించలేదన్నారు. నిరసన ప్రదర్శన చేసిన వారిలో జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సముద్రాల అంబేద్కర్, గోరుముచ్చు రవికుమార్, గడ్డం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

**ప్రజాశక్తి-గన్నవరం**

గన్నవరం గ్రామపంచాయతీ పరిధిలోని పలు వీధులలో డ్రైనేజీ వ్యవస్థను గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య బినాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. పంచాయతీ కార్మికులతో గ్రామ వీధుల్లోని చెత్తను తొలగించాలని, డ్రైనేజీ వ్యవస్థలో నీరు సక్రమంగా పారుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు.

# అవనిగడ్డలో భారీ వర్షం

### ఈదురుగాలులతో నేలవాలిన వరి : రైతుల్లో ఆందోళన

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

తుఫాన్ మహాబలిపురం వద్ద తీరం దాటిందనే సమాచారం రైతుల్లో దివిసీమ రైతుల్లో కాస్త సంతోషాన్ని నింపినప్పటికీ దాని ప్రభావంతో శనివారం సాయంత్రం ప్రారంభమైన భారీ వర్షంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. ఐదు గంటల నుండి వర్షం ప్రారంభం కాగా ఆగకుండా కురవడంతో రైతులు మరింత కలత చెందుతున్నారు. ఇప్పటికే కోసి పన మీద ఉన్న పంటచేలు నీట మునిగి పంట దెబ్బ తినే ప్రమాదం ఉండగా మిగిలిన పంట పొలాలు రెండురోజులుగా వీస్తున్న ఈదురుగాలు లకు పంట పొలాలు నేలవాలాయి. ఈ భారీ వర్షంతో పడిపోయిన చేలల్లో నీళ్లు నిలబడి ఆ పంట మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కష్టపడి అప్పులు తెచ్చి పండించుకున్న పంటలు చివరకు నోటికాడకు వచ్చే సమయానికి తుఫాను పంటలను తన్నుకు పోతుందంటూ తీవ్ర నిరాశకు గురౌతున్నారు. ఈ ఏడాది ఎలాంటి ప్రకతి ఇబ్బందులు లేకుండా పంటలు బాగా పండాయని అనుకుంటున్న తరుణంలో ఇలాంటి విపత్తు రావడం రైతులకు నిజంగా ఆశనిపాతం లాంటిదని పేర్కొంటున్నారు. ఆదివారం కూడా వర్షాలు పడితే పంట పొలాలు మునిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

## బంటుమిల్లి పోలీస్‌స్టేషన్లో వార్షిక తనిఖీ

**ప్రజాశక్తి-బంటుమిల్లి**

బందరు డిఎస్‌పి మాసుం బాషా బంటుమిల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం వార్షిక తనిఖీని నిర్వహించారు. స్టేషన్‌లో నిర్వహించే రికార్డులను, కేసులకు సంబంధించిన ఫైల్స్‌ను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులు నిర్వహణ సక్రమంగా ఉందని తెలిపారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాలు మేరకు స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శులు (మహిళా పోలీసులు) తో మాట్లాడి గ్రామములోని విషములను తెలుసుకొని, వారికి పలు సూచనలు చేశారు. పెడన సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ బంటుమిల్ ఎస్ఐ ఎ. పైడిబాబు తదితరులు పాల్గొన్నారు

రికార్డులను తనిఖీచేస్తున్న డిఎస్‌పి మాసుం భాష

## నిరుపేదలకు అన్నదానం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు**

స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. నాగేశ్వరరావు ఆయన కుమారులు గణేష్ చందు, వారి కుటుంబ సభ్యుల సహకారంతో 100 నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ వైపిసి ప్రసాద్, ఫణి గోపాల్, జి ఎస్ బోస్, బి.నాగేశ్వరరావు, పరంధామయ్య, మోహనరావు, సిహెచ్ రాజా తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ప్రతినిధులు

## రాముడు పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

వైసిపి జిల్లా వ్యవసాయ సలహా మండలి కార్యవర్గ సభ్యులు సామర్ల రామచంద్రరావు(రాముడు) జన్మదిన వేడుకలు వైసిపి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. సింహాద్రి వెంకటేశ్వరరావు సమక్షంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల బూత్ కన్వీనర్ కొల్లాల మధుసూదనరావు, పార్టీ నాయకులు తోట శివప్రసాద్, రేపల్లె వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేస్తున్న సామర్ల రాముడు

# ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్

### 28న పశ్చిమ కృష్ణా ఎన్నికలు
### 14న నామినేషన్ల స్వీకరణ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఈనెల 28వ తేదీన ఎపిఎన్‌జిఓ అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా (పశ్చిమ కృష్ణా) శాఖ కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల అధికారి బి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న నామినేషన్ల స్వీకరించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిన్నట్లు తెలిపారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్లో ఎన్‌టిఆర్ జిల్లా (పశ్చిమ కృష్ణా) శాఖ కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి ఒక అధ్యక్ష పదవి, ఒక సహాధ్యక్ష పదవి, ఐదు ఉపాధ్యక్ష పదవులు, ఒక కార్యదర్శి, ఒక కార్యనిర్వహక కార్యదర్శి, నాలుగు సంయుక్త కార్యదర్శులు, ఒక మహిళా సంయుక్త కార్యదర్శి, ఒక కోశాధికారి పదవులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. 14న మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గాంధీనగర్‌లోని ఎపిఎన్‌జివో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం నామినేషన్లకు పరిశీలించి జాబితాను సిద్ధం చేస్తామన్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. రాత్రి 8.30 గంటలకు పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు. 28వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికల నిర్వహిస్తామని, అనంతరం లెక్కింపు నిర్వహించి గెలుపు పొందిన అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. అభ్యర్థులు ఒక్కో పదవికి రూ.300 నామినేషన్ రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎపిఎన్‌జివో అసోసియేషన్ అమరావతి శాఖ కార్యదర్శి బి.తులశీరత్నం సహాయ ఎన్నికల అధికారిగా, కోశాధికారి ఏ.రంగారావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారని ఎన్నికల అధికారి బి.జానకి ఆ ప్రకటనలో తెలిపారు.

సభ్యులకు డివిడెండ్ పంపిణీ చేస్తున్న జమలపూర్ణమ్మ

## సొసైటీ సభ్యులకు డివిడెండ్ పంపిణీ

**ప్రజాశక్తి - విజయవాడ**

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ విజయవాడ వారి సమావేశం శనివారం ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ హాజరయ్యారు. సభ్యులకు ఆమె చేతుల మీదుగా డివిడెంట్ పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు బి.విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘ నాయకులు కళ్లెపల్లి మధుసూధన రాజు, బీరం వెంకట రమణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లి దుర్మరణం

### కుమారుడికి తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి - విజయవాడ**

కృష్ణలంకలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ మరణించగా, కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. జాతీయ రహదారిపై కృష్ణలంక వద్ద లారీ, కారు ఢీకొన్నాయి. హైదరాబాద్ నుండి నర్సీపట్నం వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న తల్లి సంపూర్ణమ్మ అక్కడికక్కడే మరణించింది. ఆమె కుమారుడు విష్ణుకి తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను ఆస్పత్రికి తరలించారు. కృష్ణలంక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే

### యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** సిపిఎస్ రద్దు చేయడం తప్ప వేరే ఎటువంటి ప్రతిపాదనలను అంగీకరించబోమని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల మాదిరిగా సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిపిఎస్ ప్రతిపాదన ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, దీనికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎం.కృష్ణయ్య, ఏ.సుందరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. దాచుకున్న సొమ్ముకు సంబంధించి రుణాలు, పార్ట్ పేమెంట్ వంటి బకాయిలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టడం, అదేమని అడిగి నిరసనకు పూనుకుంటే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి బకాయిలు విడుదల చేయాలన్నారు. బదిలీ ఉత్తర్వులులో సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్ కుమార్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

# చెరువుల కట్టలు ఆధునీకరణ

**ప్రజాశక్తి - విజయవాడ రూరల్**

రైతుల భాగస్వామ్యంతో రూరల్‌లోని నున్నలో రూ.8 లక్షల వ్యయంతో చెరువు కట్టలను ఆధునీకరించారు. గ్రామ పంచాయతీ పరిధిలోగల పుల్లాయి, ఎర్ర, బూర్గుల చెరువుల కట్టలు గత కొన్నళ్లుగా అభివద్ధికి నోచుకోలేదు. దీంతో ఆ చెరువుల కింద గల ఆయకట్టు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఇళ్లకు చేర్చుకునేందుకు అవస్థలు పడుతున్నారు. దీంతో రైతులందరూ సమష్టిగా రూ.8 లక్షలను సమీకరించి చెరువు కట్టలను అభివద్ధి పర్చారు. చెరువు కట్టలు వాకింగ్ ట్రాక్ కూడా ఉపయోగ పడుతోందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మొదటి పేజీ తరువాయి

విజయవాడ రూరల్ మండలంలో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న టిడిపి నేతలు

### వరి రైతు కంట కన్నీరు

ఎకరానికి రూ.35 వేలకుపైగా వ్యయమైంది. పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి కన్నెర చేసింది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షం నిండా ముంచింది. ధాన్యం సేకరణ నిబంధనల మేరకు తడిచిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అవకాశం ఉండదు. దీంతో రైతులు ఈ రంగు మారిన ధాన్యం అమ్ముకోవడం అసాధ్యంగా మారుతుంది. పెట్టిన పెట్టుబడులు రాక అప్పులపాలయ్యే పరిస్థితి ఏర్పడిందని రైతులు లబోదిబో అంటున్నారు.

**ఐదు గంటల వరకు స్వల్పంగానే...**

శనివారం సాయత్రం ఐదు గంటల వరకు స్వల్పంగానే వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా నాగాయలంకలో 8.6 మిల్లీమీటర్లు, చల్లపల్లిలో 0.8, పెడనలో 0.6, కోడూరులో 2, మచిలీపట్నంలో 0.5, ఘంటసాల, గుడివాడ, కృత్తివెన్ను, పామర్రు, ఉంగుటూరుల్లో 0.1 చొప్పున, గూడూరులో 1.8 మిల్లీమీటర్ల మేర వర్షపాతం నమోదైంది.

**రైతుల్లో ఆందోళన**

**ప్రజాశక్తి - వత్సవాయి, విజయవాడ రూరల్ :** తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో వత్సవాయి మండలంలో పత్తి, మిర్చి, వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు కల్లాల్లో ధాన్యాన్ని ఆరబోశారు. వర్షాల కారణంగా పట్టాలు కప్పారు. వత్సవాయి, కన్నెవేడు, ఇందుకుపల్లి, ఖమ్మంపాడు తదితర గ్రామాల్లో మిర్చి తడవకుండా పట్టాలు కప్పారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఓ మోస్తరు వర్షం కురిసింది. విజయవాడ రూరల్ మండలం పి. నైనవరం, అంబాపురం, పాతపాడు, నున్న, కొత్తూరు తాడేపల్లి, పైడూరుపాడు తదితర గ్రామాల్లోని రైతులు మిషన్లతో కోయించిన వరిధాన్యాన్ని పొలాల్లో ఆరబెట్టారు. ఈ ధాన్యాన్ని పలువురు టిడిపి నాయకులు పరిశీలించారు.

### కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అండ

వీరెవరికీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధి నుండి నయాపైసా అందలేదు. ప్రభుత్వం, కార్మిక శాఖ పట్టించుకోలేదు. కానీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆ కార్మిక కుటుంబాలకు అండగా నిలిచి పోరాడింది. యజమానులతో చర్చించింది. మరణించిన పైడియ్య కుటుంబానికి రూ.3.30 లక్షలు యజమాని, మరో రూ.30 వేలు మేస్త్రి శ్రీనివాస్ ఆర్థిక సాయం ఇవ్వటానికి అంగీకరించారు. ఈ నేపథ్యంలో శనివారం న్యూ ఆర్‌ఆర్ పేటలో జరిగిన పైడియ్య సంతాప సభలో మతుడి భార్య, కుటుంబ సభ్యులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు చెక్కు అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రాధా, వెంకటరమణ కుటుంబాలకు న్యాయం చేయాలని, మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని యూనియన్ కోరుతోంది. ఆర్థిక సాయం కోసం పోరాడుతోంది. గాయపడ్డ కార్మికుల కుటుంబ సభ్యులను సిపిఎం నేత సిహెచ్.బాబూరావు కలిశారు. వారికి పూర్తిగా అండగా నిలుస్తామని బాబూరావు హామీ ఇచ్చారు. కార్మికులు ఐక్యంగా పోరాడి ప్రభుత్వంపై, యజమానులపై ఒత్తిడి తేవాలని ఆయన సూచించారు. పైడియ్య సంతాప సభలో ఇంకా సిఐటియు నేతలు కె.దుర్గారావు, గోవిందు, ఎం.బాబూరావు తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా బాబూరావు, నేతలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికిపైగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఇసుక కొరత, కరోనా కారణంగా భవన నిర్మాణ రంగం కుదేలై కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. భవన యజమానుల నుండి వసూలు చేసిన సెస్ ద్వారా ఏర్పడిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధి రూ.1200 కోట్లను ప్రభుత్వం మళ్లించి తన ఖజానాలో వేసుకోవటం దుర్మార్గమన్నారు.

### భవానీల దీక్ష విరమణకు పటిష్ట ఏర్పాట్లు

లేకుండా ఏర్పాట్లు చూడాలన్నారు. ప్రసాదాలకు లోటు లేకుండా స్టాక్ సిద్ధం చేసుకోవాలన్నారు. భవానీల నుండి ఎటువంటి ఫిర్యాధులు రానీయకుండా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు ఆలయ ఇవో భ్రమరాంబ మాట్లాడుతూ భవానీలకు అమ్మవారిని దర్శించేందుకు ఉచిత దర్శనం ఉంటుందని, దీంతోపాటు రూ.100, రూ.300, రూ.500 టికెట్లు వియంసి, వినాయకుని గుడి, మోడల్ గెస్ట్ హౌస్ ఎదురుగా గల మసీదు వద్ద ప్రత్యేక కౌంటర్లలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈసమావేశంలో డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, అడిషినల్ డిసిపి సర్కార్, ఎసిపి హనుమంతరావు, ఆలయ ఇఇలు కోటేశ్వరరావు, ఎల్. రమాదేవి, నగరపాలక సంస్థ ఇఇ నారాయణ మూర్తి పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON□BLE VIII ADDL.DISTRICT & SESSIONS JUDGE COURT AT VIJAYAWADA**
**Crl.Appeal No.206/2017**
Gommanani Lakshmi Narayana ...Appeliant
AND
Itha Subba Rao ....Respondent No.1
To,
**Respondent No.1:-**
Itha Subba Rao, S/o, Venkata Subbaiah, Hindu, aged 37 years, 1st Floor, D.No.29-28-1/35, Kovelamudivari Street, Suryaraopet, Vijayawada.

పై నెంబరు క్రిమినల్ అప్పీలు నందు రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ, ఉద్ధేశ్యపూర్వకముగా తీసుకోనందున, శ్రీకోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.16-12-2022న తారీఖు ఉదయం 10-30గం.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా మీ అడ్వకేటు గారి గానీ హాజరై మీ అభ్యంతరములు తెలుపగలరు. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:16-12-2022
కె.వి.యస్.సత్యనారాయణమూర్తి,
అడ్వకేట్, విజయవాడ,
సెల్.నెం.9849643848.

## కొనసాగుతున్న నిర్వాసితుల దీక్షలు

**ప్రజాశ క్తి-గన్నవరం**

విమానాశ్రయ నిర్వాశితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దావాజీగూడెంలో చేపట్టిన రిలే నిరాహార

శిబిరంలో పాల్గొన్న నిర్వాశితులు

దీక్షలు శనివారానికి 33వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు యేసురత్నం మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసినా సరైన హామీ ఇవ్వలేదని, తమకు రావలసిన ఇంటి అద్దె బకాయిలు చెల్లించాలని, కొత్తగా ఇల్లు కట్టుకోవడానికి ఒక్కొక్కరికి రూ. 15 లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వమే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సాయం

**ప్రజాశక్తి పెడన**

ఇటీవల మృతి చెందిన పెడన జయలక్ష్మి పిఎసిఎస్ సంఘ సభ్యులు బొడ్డు బిక్షం, మారుబోయిన పులేందర్‌రావు కుటుంబాలకు పిఏసిస్ ద్వారా శనివారం

ఆర్ధిక సహాయం చేస్తున్న ప్రతినిధులు

ఆర్దిక సాయం అందించారు. ఈ సందర్భంగా సంఘ చైర్‌పర్సన్ వరుదు రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు ప్రకారం గహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు జోగి రమేష్ సారాధ్యంలో మృతి చెందిన సంఘ సభ్యుల మట్టి ఖర్చులు నిమిత్తం ఒక్కొ కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున రెండు కుటుంబాలకు రూ. 20 వేలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, సీఈఓ తోట హరిబాబు, గోవాడ బాలకష్ణ, వరుదు రంగారావు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

**ప్రజాశక్తి-మోపిదేవి**

మండల పరిధిలోని పెదప్రోలు శివారు కప్తానుపాలెం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వద్ద శనివారం ఉదయం పాల ఉత్పత్తిదారులకు బోనస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కష్ణ మిల్క్ యూనియన్ అసిస్టెంట్ మిల్క్ ప్రొక్యూర్మెంట్ ఆఫీసర్ ఎం వరప్రసాద్ మాట్లాడుతూ అవనిగడ్డ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌కు చెందిన 1845 మంది సభ్యులకు రూ. 21, 11, 889 బోనస్ అందజేయడం జరుగుతుందని చెప్పారు. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే క్షీర బంధు పథకం ద్వారా రూ. 50వేల ఆర్ధిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. , పాడి పశువు అనారోగ్యంతో మరణిస్తే బీమా అందజేయడం జరుగుతుందని, కష్ణామిల్క్ యూనియన్ వారు ఇకనుంచి ఏడాదికి మూడుసార్లు బోనస్ పంపిణీ చేయడం జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు ఎం సీతారామయ్య, సంఘం సిబ్బంది కాకి అశోక్, సంఘం సభ్యులు, పాలవత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో

## పేదల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం : ఉమా

**ప్రజాశక్తి-మైలవరం**

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోవటం లేదని రాజీ మంత్రి, లుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శనివారం మైలవరంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన సిఎం జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారన్నారు. అభివృద్ధి అనేది మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పేదవాడి ఇంటి నిర్మాణ కలను నిర్వీర్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విమర్శించారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని 2 వ వార్డు కాకాని నగర్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని తెలిపారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను కట్టకపోవడంతో పాటు లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వకపోవడంతో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు అద్దెకు ఉండే పరిస్థితులు వచ్చాయన్నారు. దీనివల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడటంతోపాటుగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పొరేట్ స్థాయిలో పేదవారికి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇళ్లను నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కలను భగ్నం చేసిందన్నారు. కేవలం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టబడటంతో కక్షసాధింపు చర్యలతో లబ్ధిదారులకు ఇళ్లను అందజేయకుండా పూర్తిగా నిర్మాణం చేయబడిన ఇళ్లను అటకెక్కించారన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, సామినేని మనోహర్, పేరం సైదేశ్వర రావు, గునుగు భాస్కరరావు, మఱ్రిపుడి శ్రీనివాసరావు (కారం శ్రీను), కల్లం రామిరెడ్డి, వెనిగండ్ల పండు, గింజుపల్లి రాము, మేడికొండ రాజబాబు, కోణాల రాజశేఖర్, కె.ఎస్.ఆర్ ప్రసాద్, గోనుగుంట్ల చంటి, యర్రమనేని కిషోర్, మూడావతు నాగరాజు, పాతలోతు నాగేశ్వరరావు, షేక్ ఖాజా, కూరాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో మాట్లాడుతున్న దేవినేని ఉమా

## బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**ప్రజాశక్తి... గన్నవరం**

బి జె పి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలుపై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గన్నవరం సిపిఐ కార్యాలయంలో పార్టీ కార్యవర్గ సమావేశం జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముక్కా మల ఉమామహేశ్వరవు అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నార్ల మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలను కారు చౌకగా అమ్ముతోందన్నారు. సమస్యలపై నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు మతోన్మాద చర్యలకు పాల్పడుతోందన్నారు. లౌకిక ప్రజాస్వామ్య శక్తులను కలుపుకుని బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటం నిర్వహించాలన్నారు. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు రుణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే వి వి ప్రసాద్, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి అడ్డ డా ప్రసాద్, సిపిఐ గన్నవరం నియోజకవర్గ సమితి కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కార్యవర్గ సభ్యులు పెద్దు వెంకటరత్నం, కాట్రగడ్డ రామచంద్రజోషి, శనగల సుబ్బారెడ్డి, గొంది శోభనాచలపతిరావు, మంచికంటి సాంబయ్య, కటవరపు విజయరావు, పెద్దు నిర్మల, చాగంటిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

## ప్రజలభాగస్వామ్యం అవసరం : చైర్మన్

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

పారిశుధ్యం, పరిశుభ్రత, నీటి సరఫరాకు సంబందించి సమస్యల పరిష్కారంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఉయ్యూరు నగరపంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అన్నారు. యూనిసెఫ్, సెర్ప్ సంస్థల ఆధ్వర్యంలో ఉయ్యూరు పట్టణంలో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత అనే అంశాలపై ప్రజా ప్రతినిధులు, నగరపంచాయతీ అధికారులు, పౌరులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నగరపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సహజవనరులు విచక్షణా రహితంగా వాడకుండా పొదుపు గా వినియోగించాలన్నారు. నీటి వినియోగం, వ్యర్థ పదార్థాల నిర్వహణ విషయంలో మరింత బాధ్యతగా మెలగాలని సూచించారు. మానవ మనుగడకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి అవసరమయ్యే సహజ వనరుల్లో ఒకటైన నీటిని కలుషితం చేసుకుని అదేనీటిని తాగి అనేక రోగాల భారిన పడుతున్నామని కమిషనర్ పి. వెంకటేశ్వరరావు అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పారిశుధ్య కార్మికులకు చెత్త అందజే ఎలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వైస్ చైర్మన్ సోలెసురేష్ బాబు, అర్హతు స్నీసా, పార్ట్స్ సంస్థ అర్బన్ వాష్ ప్రాజెక్టు స్టేట్ కో-ఆర్డినేటర్ బీవీ రావు, రామక ష్ణ, గోవిందరాజులు, మనీషా తదితరులు పాల్గొని శిక్షణ నిచ్చారు.

## హక్కుల పరిరక్షకు కృషి చేయాలి

**నందిగామ** : మానవ హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సీనియర్ పాత్రికేయులు డాక్టర్ గంటా విజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక మరియనివాస్ జూనియర్ కాలేజ్‌లో మానవ హక్కులపై ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. గౌరవం, స్వేచ్ఛ, అందరికీ న్యాయం ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ మానవ హక్కుల అంశంగా ఎంచుకుందన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం దక్షిణ భారత వర్కింగ్ చైర్మన్ ఆత్కూరు బాలాజీ మాట్లాడుతూ బాలలను తల్లిదండ్రులు, టీచర్లు, పనిచేసే చోట యజమానులు కొట్టడం, తిట్టడం, అవమానించడం, స్వార్థ ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం, సరైన ఆహారం అందించకుండా ఉండడం, బాలల హక్కులను హరించడంగా పరిగణిస్తారన్నారు. డాక్టర్ అంజలి మాట్లాడుతూ ఆడపిల్లలు అబార్షన్, చదువుకునే హక్కు, బాల్య వివాహాలు, చైల్డ్ ట్రాఫింగ్, లైంగిక దాడులు గహహింస మీద అవగాహన కల్పించారు.వై ధీరజ్ కుమార్ మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలు ఖచ్చితంగా స్కూలుకి పంపించాలని కోరారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియ నివాస్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ గీత మరియు తదితరులు పాల్గొన్నారు.

సంతోష్‌కుమార్‌ను పరామర్శిస్తున్న సామినేని ఉదయభాను

## ఉదయభాను పరామర్శ

**జగ్గయ్యపేట:** మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, సోషల్ మీడియా సభ్యుడు ఇడుపులపాటి సంతోష్ కుమార్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈవిషయాన్ని తెలుసుకొని శనివారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటంబసభ్యులను రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరామర్శించారు. అనంతరం సంతోష్ కుమార్ దశదిన కార్యక్రమం సందర్భంగా సంతోష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## రైతులను అప్రమత్తం చేశాం : తహశీల్దార్

**ప్రజాశక్తి-మోపిదేవి**

తుపాను నేపథ్యంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరామని మోపిదేవి తహశీల్దార్ కె.నవీన్ కుమార్ తెలిపారు. రైతులు వరి పనలు, ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 1197ఎకరాలు కొక్కిలిగడ్డ, కే కొత్తపాలెం తదితర గ్రామాల్లో వరికుప్పలు వేసినట్లు, మరొక 1217 ఎకరాలు వారి కోత కోసి పంటపొనల మీద ఉన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస కుమార్ తెలిపారు.

షీల్డ్ అందుకున్న విద్యార్థులతో కలెక్టర్ డిల్లీరావు, పాఠశాల చైర్మన్ తిరుపతిరెడ్డి

## కబడ్డీ పోటీల్లో నేతాజీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - భవానీపురం :** విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యూటోరియల్స్ అసోసియేషన్ (విసిఎస్‌టిఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో భవానీపురంకు చెందిన నేతాజీ హైస్కూల్ ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులను గెలుచుకుంది. ఈనెల 8,9,10 తేదీలలో చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యూటోరియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేడియంలో క్రికెట్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో భవానీపురం నేతాజీ హైస్కూల్ విద్యార్థులు కబడ్డీలో పాల్గొని తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా శనివారం రైల్వేస్టేడియంలో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిధిగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహద పడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీలో పోటీలలో 20 ప్రైవేటు పాఠశాలలు పాల్గొనగా, భవానీపురంలోని నేతాజీ హైస్కూల్ ప్రథమ స్థానం సాధించటం పట్ల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా నేతాజీ హైస్కూల్ చైర్మన్ కె. తిరుపతి రెడ్డి విజేతలకు రూ. 10 వేలు బహుమతిగా అందజేశారు. చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యూటోరియల్స్ అసోసియేషన్ సభ్యులు, నేతాజీ పాఠశాల యాజమాన్యం కె. రాజేష్ రెడ్డి, కె. దినేష్ రెడ్డి, కె. అరుణకుమారి, శిరీష, లావణ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## 'హిట్-2' చిత్రం విజయయాత్ర

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ :** విజయవాడలో హిట్ 2 చిత్రం విజయ యాత్రలో భాగంగా హీరో అడవి శేషు, హీరోయిన్ మీనాక్షి చౌదరి సందడి చేశారు. బందర్ రోడ్డులోని ఓ ప్రైవేట్ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో అడవి శేష్ మాట్లాడుతూ నా గత చిత్రం మేజర్‌ని మహేష్ బాబు ప్రొడ్యూస్ చేశారనీ తెలిపారు.అగ్ర హీరోలు నన్ను నమ్మి చిత్రాలు తీయడం చాలా ఆనందంగా ఉందనీ అన్నారు. ప్రతిసారి పోలీస్ రోల్ లో కనిపిస్తున్న కథలు వేరనీ పేర్కొన్నారు. హీరోయిన్ మీనాక్షి చౌదరి మిస్ వరల్డ్, మిస్ యూనివర్స్ గా మంచి గుర్తింపు తెచ్చుకుందనీ,ఈ చిత్రంలో ఆమె ఎంతో న్యాచురల్ గా నటించిందనీ అన్నారు. హిట్ వన్ లో విశ్వక్ సేన నటించారనీ, హిట్ 2లో నేను నటించడం చాలా ఆనందంగా ఉందనీ పేర్కొన్నారు. హిట్ ద థర్డ్ కేసులో నాచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో నటించనున్నారని పేర్కొన్నారు. పైరసీని ఎవరు ప్రోత్సహించ్చోదని అయన పిలుపునిచ్చారు. తదనంతరం దర్శకుడు శైలేష్ కొలను మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీలను ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారనే నమ్మకంతోనే తాను చిత్రాలను తీస్తున్నట్లు చెప్పారు. తాను పుట్టింది తెనాలిలో అని విజయవాడ అంటే తనకెంతో ఇష్టమని ఇక్కడే థియేటర్లో సినిమాలు చూసి దర్శకుడు అయ్యానని తెలిపారు.

విజయకేతనం చూపుతున్న హిరో, హిరోయిన్, డైరెక్టర్

## ఆశా వర్కర్స్ యూనియన్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎ.కమల, ఆశా కార్యకర్తలు

**ప్రజాశక్తి-విజయవాడ :** ఈనెల 12 13 వ తేదీలలో విజయనగరంలో జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎం.బి.విజ్ఞాన కేంద్రాల్లో పోస్టర్ విడుదల చేశారు. విజయనగరం జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభలలో ఆశ వర్కర్లు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయిస్తామని ఆమె చెప్పారు. ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉన్న ఆశ వర్కర్లకు కనీసం సెలవులు గాని, మెడికల్ లీవులు గాని, వెటర్నిటీ లీవులు గాని లేవని, గర్భవతులైన, బాలింతలైన, ఆశ వర్కర్లు డ్యూటీ చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆమె అన్నారు. సంవత్సరానికి సాధారణ సెలవులు తోపాటు, వేతనంతో కూడిన మెటర్నిటీ మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన ఆశ వర్కర్లను వట్టి చేతులతో ఇంటికి పంపించడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో సంక్షేమ పథకాలు కోత పెట్టటం దుర్మార్గమన్నారు.కనీస వేతనం లేక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగభద్రత, తదితర సమస్యల పరిష్కారం కోసం, ఆశ వర్కర్లందరూ పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవ్వు తారని ఆమె హెచ్చరించారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి జ్యోతి కోశాధికారి పి. శ్రీలక్ష్మి, డి.సుధారాణి, జి .నాగేశ్వరి జానకి, రేణుక, కనకదుర్గ, హుస్సేన్ బి పాల్గొన్నారు.

## పాతూరి వీరభద్రరావుకు ప్రముఖుల నివాళి

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ :** ఆంధ్ర హాస్పిటల్స్ చైర్మన్ పాతూరి వీరభద్రరావు(82) గత కొద్ది రోజులుగా వయ స్సుకు సంబం ధించి ఆరోగ్య సమస్యలతో ఆంధ్ర హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని కరెన్సీ నగర్‌లోని స్వగృహానికి తరలించగా శనివారం ప్రముఖ రాజకీయ నాయ కులు, వ్యాపారవేత్తలు, పలువురు వైద్య ప్రముఖులు సహా ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో విచ్చేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. పాతూరి వీరభద్రరావు విశ్రాంత రైల్వే అధికారి. ఆయనకు భార్య సత్యవర్ధని, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అందరూ వైద్య వత్తిలో స్థిరపడి వివిధ రకాల వైద్య సేవలందిస్తున్నారు. ప్రథమ కుమారుడు డాక్టర్ పి.వి. రమణమూర్తి, ప్రముఖ గ్యాస్ట్రో సర్జన్, ఆంధ్ర హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. రెండవ కుమారుడు డాక్టర్ పి.వి.రామారావు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, కుమార్తె డాక్టర్ పద్మ పాతూరి ప్రముఖ ఫీటల్ మెడిసిన్ వైద్యురాలిగా సేవలందిస్తున్నారు.

## జలీల్‌ఖాన్ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలువురు తెలుగుదేశం నాయకులు తారాపేటలోని జలీల్‌ఖాన్ ఇంటికి వెళ్లి ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియచేశారు. పలుచోట్ల కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జలీల్‌ఖాన్‌ను 45వ డివిజన్ టిడిపి అధ్యక్షులు దేవరకొండ చక్రవర్తి శాలువతో సత్కరించారు.

# ప్రోగ్రెసివ్ ఫ్రంట్ హవా

**విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్యానల్ విజయదుందుభి మోగించింది. రెండోసారి విజయం సాధించడం ద్వారా సొసైటీపై పట్టుసాధించింది. గతంలో ఉన్న ఆరు డైరెక్టర్ పదవులకు అదనంగా మరో నాలుగు పదవులను కైవశం చేసుకుని పూర్తి ఆధిక్యతను ప్రదర్శించింది. 11 డైరెక్టర్ల స్థానాలకుగాను అత్యధికంగా 10 స్థానాలను కైవశం చేసుకుంది.**

నూతన పాలకవర్గం అభినందన సభ

విజయవాడ హనుమాన్‌పేటలోని జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ హైస్కూల్‌లో ఈనెల 4న జరిగిన ఎన్నికల్లో మొత్తం 1536 ఓట్లకుగాను 1232 ఓట్లు పోలయ్యాయి. 80 శాతం పోలింగ్ నమోదైంది. ప్రోగ్రెసివ్ ఫ్రంట్, ఈశ్వర్, విఎంసి ఎంప్లాయీస్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్యానల్స్ పోటీ చేశాయి. అయితే ప్రధానంగా ప్రోగ్రెసివ్ ఫ్రంట్, ఈశ్వర్ ప్యానల్స్ మధ్యే పోటీ జరిగింది. గత ఎన్నికల్లో 1889 మంది ఓటర్లుండగా, ఈసారి ఉద్యోగ విరమణ, మరణాలు తదితర కారణాలతో 353 మంది తగ్గారు. నగర పాలక సంస్థలో మొత్తం 3,600 మంది శాశ్వత సిబ్బంది ఉన్నారు. వీరిలో 1536 మందికి మాత్రమే సొసైటీలో సభ్యత్వం ఉంది. మొత్తం 11 డైరెక్టర్ల పదవులకు మూడు ప్యానల్స్ తరుపున 37 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సిట్టింగ్‌గా ఉన్న ప్రోగ్రెసివ్ ఫ్రంట్ తరుపున 11 మంది, ఈశ్వర్ ప్యానల్ తరుపున 11 మంది, విఎంసి ఎంప్లాయీస్ మినిస్టీరియల్ అండ్ ఆల్‌ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్యానల్ తరుపున 10 మందితోపాటు మరో ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు బరిలోకి దిగారు. ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్లోనూ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ పూర్తి ఆధిక్యతను ప్రదర్శించింది. ప్రోగ్రెసివ్ ఫ్రంట్ హవాతో ఈశ్వర్‌ప్యానల్ గతంలో ఉన్న డైరెక్టర్లను కూడా నిలబెట్టుకోలేకపోయింది. గత ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌కు ఆరుగురు డైరెక్టర్లు ఉండగా, ఈశ్వర్ ప్యానల్‌కు ఐదుగురు ఉన్నారు. అయితే ఈసారి 10 డైరెక్టర్ల స్థానాలను ప్రోగ్రెసివ్ ఫ్రంటే కైవశం చేసుకుంది. కేవలం ఒక్క స్థానమే ఈశ్వర్ ప్యానల్‌కు దక్కింది. ఫ్రంట్ తరపున గుంజా అజయ్‌కుమార్, గుర్రం ఆంజనేయులు, భూపతి గోవిందరావు, గుంటక ప్రభాకర్, తాడిశెట్టి నాగరాజు, తిరుమారెడ్డి బ్రహ్మారెడ్డి, తోపుల శివశంకర్, వేజెండ్ల ప్రభావతి, బచ్చు రాజేష్, సింహాద్రి మస్తాన్‌రావు గెలుపొందారు. అనంతరం సొసైటీ అధ్యక్షులుగా గుంజా అజయ్‌కుమార్‌ను, కార్యదర్శిగా తిరుమారెడ్డి బ్రహ్మారెడ్డిని, ఉపాధ్యక్షులుగా గుర్రం ఆంజనేయులును, సహాయ కార్యదర్శిగా సింహాద్రి మస్తాన్‌రావును డైరెక్టర్లు ఎన్నుకున్నారు.

7 వీక్షణం

### ఓటర్లలో నమ్మకాన్ని పెంచిన ప్రోగ్రెసివ్ ఫ్రంట్

నగరపాలక సంస్థ సొసైటీ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌ను సభ్యులు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం కాకతాళీయంగా జరగలేదు. ప్రత్యర్థులు డబ్బు, మద్యం తదితర రూపాల్లో అనేక ప్రలోభాలకు గురిచేసినా లొంగకుండా ఓటర్లు మంచి తీర్పునివ్వడం అభినందనీయం. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ఫ్రంట్‌కు విజయం చేకూర్చి సొసైటీ అభివృద్ధికి, మరింతగా సేవలందించడానికి సభ్యులు మరో అవకాశం కల్పించారు. సొసైటీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు భవిష్యత్తులో అందించబోయే సేవల గురించి ఫ్రంట్ అభ్యర్థులు నమ్మకాన్ని కలిగించగలిగారు. గత ఐదేళ్లలో సొసైటీ కార్యకలాపాల నిర్వహణ, సభ్యులకు రుణ సదుపాయం, ఇతర సౌకర్యాల కల్పన, పారదర్శకత, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఓటర్లకు నమ్మకాన్ని కల్పించి విజయం సాధించారు. అందుకే ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌ను ఉద్యోగులు, కార్మికులు ఆదరించారు. ఓటర్లుగా ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రీలు ఫ్రంట్‌కు దన్నుగా నిలిచారనడానికి రెండోసారి భారీ ఆధిక్యత, అత్యధిక స్థానాలతో విజయం చేకూర్చడమే నిదర్శనంగా నిలిచింది. మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు), ఎఐటియుసి, యుటిఎఫ్, ఎస్‌టియు తదితర ఉద్యోగ, కార్మిక సంఘాలు ఊతంగా నిలిచాయి. ఈ నేపథ్యంలో సభ్యుల నమ్మకాన్ని మరింతగా పెంచేలా నూతన పాలకవర్గం కృషి చేయాల్సి ఉంది. సొసైటీ సేవలను మరింతగా ఉద్యోగుల చెంతకు చేర్చాలి. సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు, మెరుగైన సేవలందించేందుకు సమిష్టిగా శ్రమించాల్సి ఉంది. ఎన్నికల్లో విడుదల చేసిన మ్యానిఫెస్టో అమలుకు నిరంతరం కృషి చేయాలి. నగర పాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలు కూడా ఇందుకు అవసరమవుతాయి. రెండోసారి గెలుపొందడం ద్వారా తమపై మరింత బాధ్యత పెరిగిందన్న విషయాన్ని నూతన పాలకవర్గం గుర్తించి ముందుకు వెళుతుందని ఆశిద్దాం.

**- ఎం.బి.నాథన్**

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.